జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | బుధవారం 6 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 92 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

## 'టాప్ నంబర్లు' లేకుండానే ప్రయాణికుల తరలింపు

## నిబంధనలు తుంగలోకి తొక్కుతున్న కొందరు డ్రైవర్లు







నగరంలోని కొందరు ఆటోవాలాలు ట్రాఫిక్ నిబంధనలు, పోలీసుల సూచనలను తుంగలోకి తొక్కుతున్నారు. తమకు నిబంధనలు వర్తించబోవనే రీతిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులను చేరవేసే ఆటోలు పోలీసులు సూచించిన మేరకు పోలీసు రిజిస్ట్రేషన్ (టాప్) నంబర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ కొందరు ఆటో డ్రైవర్లు పోలీసు రూల్స్‌తో తమకేంటి అన్నట్లుగా వ్యవహరిస్తూ పోలీసు శాఖ రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండానే తిరుగుతున్నారు. గతంలో పోలీసు అధికారులు జారీ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్‌ను ప్రతి ఆటో డ్రైవర్ పొందాల్సి ఉంటుంది. వారు జారీ చేసిన టాప్ నంబర్‌ను ఆటో వెనకాల అతికించి వాహనం నడపాలనే నిబంధనలు ఉన్నా యి. కానీ కొంత మంది ఆటో డ్రైవర్లు పోలీ సు రిజిస్ట్రేషన్ మాట దేవుడెరుగు అన్నట్లుగా వ్యవహరిస్తూ పలు కంపెనీల ప్రకటనలకు సంబంధించిన పోస్టర్లు, ఇతర స్కీములకు సంబంధించిన స్టిక్కర్లను ఆటో టాప్ వెనకాల పెట్టుకొని ప్రచారం చేస్తున్నారు. ఇలా ప్రచార పోస్టర్లు వేసుకుంటే వారికి రోజువారీగా రెంట్ దొరుకుతుందని ఆశిస్తున్నారు. దీంతో పలువురు ఆటో యజమానులు పోలీసు రిజిస్ట్రేషన్ నంబర్లను పక్కన పెట్టి, కంపెనీలు, షో రూంల ప్రచార పోస్టర్లను ఆటోల వెనకాల పెట్టుకొని దర్జాగా తిరుగుతున్నారు.

**నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు ఏవీ?**

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా కేవలం డబ్బుల కోసం ప్రచార పోస్టర్లను అతికించుకొని నగరంలో తిరుగుతున్న ఆటోలు ట్రాఫిక్, సివిల్ పోలీసులకు కనిపించడంలేదా అనే ప్రశ్న లు ఉత్పన్నమవుతున్నాయి.



# వడ్లు కొనడంలేతని రైతుల ఆందోళన

## ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గేట్ వద్ద ధర్నా

**ఎల్లారెడ్డి రూరల్, మే 5:**

ధాన్యం కొను గోలు చేయడంలేదని అన్నదాతలు ఆందో ళన చేపట్టారు. మూడు రోజులుగా అన్నా సాగర్ గేట్ వద్ద ఉన్న కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, వెంటనే ప్రారం భించాలని కోరుతూ ఎల్లారెడ్డి-బాన్సువాడ ప్రధాన రహదారిపై మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. 15 రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ప్రారంభమైందని, ఇప్పటివరకు నాలుగు లారీల ధాన్యం మాత్రమే తరలించారని తెలిపారు. ఆదివారం నుంచి హమాలీలు రాకపోవడంతో కాంటా చేయడం పూర్తిగా నిలిచిపోయిం దన్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్నా కాంటా చేయడంలేదని మండి పడ్డారు. ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ రైతుల వద్దకు చేరుకున్నారు. హమాలీలను వెంటనే పిలిపించి తూకం ప్రారంభిస్తానని భరోసా ఇవ్వ డంతో రైతులు ధర్నా విరమించారు. ఆందోళనలో అన్నా సాగర్ గ్రామ మాజీ సర్పంచ్ పెరుగు నాగరాజు, రైతులు వెంకట్‌రెడ్డి, దుర్గారెడ్డి, రాజుయాదవ్, హరినాథ్‌రెడ్డి, భానుగౌడ్, పేశెట్టి రాజు, అంజయ్య పాల్గొన్నారు.

### ఆదాయ వనరుల పెంపుపై

# స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

## రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

## ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు




స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు.

# క్యాసంపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సన్మానం

పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాలువాలతో సత్కారం



**కామారెడ్డి రూరల్ మే 5 (ప్రజా జ్యోతి):** పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన క్యాసంపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులను గ్రామంలో ఘనంగా సన్మానించారు. మంగళ వారం గ్రామ బీజేపీ 7వ వార్డు మెంబర్ సాకలి నరసవ్వ దేవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ గ్రామ అధ్యక్షులు కొండగోని రవీందర్, ప్రధాన కార్యదర్శి న్యాతకని నర్సింలు విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి అద్భుత ఫలితాలు సాధించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాలు గ్రామానికి గర్వకారణమని, ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే ఇతర విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోరంగ నరసింహారెడ్డి, ఎరుకల సంజీవులు, తోట శేఖర్, తోట చంద్రము, కుమ్మరి శ్రీశైలం, మంగలి నరసింహులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చడం ఆనందకరమని, ఇటువంటి సన్మానాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు 50,000 జరిమానా

దేవునిపల్లి పోలీసుల కృషితో నేరస్తుడికి శిక్ష -- సాక్ష్యాలతో నిరూపిత న్యాయం

నిందితునికి శిక్ష -- కృషి చేసిన అధికారులకు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, అభినందనలు



**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)** దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఫిర్యాదుదారు తన మైనర్ కుమార్తె కామారెడ్డి లోని ఒక ప్రైవేట్ కాలేజీలో చదువుకుంటుండగా, అదే కాలేజీలో చదువుతున్న తోకల రాజశేఖర్ అనే యువకుడు ఆమెను ప్రేమిస్తున్నానని పలుమార్లు చెప్పినా బాలిక నిరాకరించింది. అయినప్పటికీ నిందితుడు ఆమె ఫోన్ నంబర్ సంపాదించి, మాట్లాడకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ వీడియోలు పంపి భయపెట్టాడు. అనంతరం బలవంతంగా మాట్లాడించే క్రమంలో వీడియో కాల్స్ సమయంలో ఆమెకు తెలియకుండా రికార్డింగ్ చేసి, ఆ పరిచయాన్ని దుర్వినియోగం చేయాలని ప్రయత్నించాడు. ఇదే సందర్భంలో మాయమాటలు చెప్పి బాలికను బయటకు ఒంటరి ప్రదేశానికి తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధితురాలు తన తల్లికి వివరించగా, ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి కేసులో బాధితురాలితో సహా వారి ఇంటివారిని, చుట్టుపక్కల వారిని విచారించి నేరస్తుడగు తోకల రాజశేఖర్, తండ్రి: రాజయ్య, (వయసు 25 సంవత్సరాలు) ను అరెస్టు చేసినారు. అన్ని రకాల సాక్షాదారాలను సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి సిహెచ్. విఆర్ఆర్ వర ప్రసాద్ నిశీదితునికి జీవిత ఖైదు శిక్ష, ?50,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.

ఈ కేసును సమర్ధవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ ఎం. జ్యోతి, కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్, అలాగే పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శేషు, ప్రస్తుత రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రంజిత్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, మరియు కోర్టు కానిస్టేబుల్ రవి ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు





**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళు ,, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సదస్సులో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి, ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్ కుమార్, అశ్విని తానాజీ వాకడే, రాజాగౌడ్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, నిజామాబాద్ జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కమిషనర్ లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది

శ్రీ రేణుకా ఎల్లమ్మ -- జమదగ్ని కళ్యాణ మహోత్సవాల 20వ వార్షికోత్సవాలకు శ్రీకారం

భక్తిశ్రద్ధల మధ్య జోగు ఎత్తిన గ్రామస్తులు --

మే 10 నుండి 13 వరకు వైభవంగా ఉత్సవాలు



**కామారెడ్డి రూరల్, మే 5 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామం మంగళవారం ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. గ్రామ దేవత శ్రీ రేణుకా ఎల్లమ్మ -- జమదగ్ని కళ్యాణ మహోత్సవాల 20వ వార్షికోత్సవాల సందర్భంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించిన జోగు ఎత్తే కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత ఘనంగా జరిగింది. గ్రామంలోని ప్రతి వీధి భక్తి నినాదాలతో మారుమోగగా, అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ మహిళలు పసుపు, కుంకుమలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో జోగు ఎత్తగా, పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జైజయధ్వానాలతో గ్రామమంతా ఉత్సవ వాతావరణం నెలకొంది. జోగును గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు తమ కుటుంబ సౌఖ్యం, గ్రామాభివృద్ధి, సస్యశ్యామలం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, శ్రీ రేణుకా ఎల్లమ్మ -- జమదగ్ని కళ్యాణ మహోత్సవాలు మే 10, 2026 నుండి మే 13, 2026 వరకు నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహించబడనున్నాయి. ఈ మహోత్సవాల్లో ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, వ్రతాలు, సాంప్రదాయ కళాప్రదర్శనలు, భక్తి కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ముఖ్యంగా కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరి సహకారంతో ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఈసారి 20వ వార్షికోత్సవాలు కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పురోహితులు మొగుళ్ళ సాయ గౌడ్, రామా గౌడ్, పోతరాజు బృందాలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ ప్రజలు మాట్లాడుతూ శ్రీ రేణుకా ఎల్లమ్మ మహోత్సవాలు గ్రామ ఐక్యతకు, సాంప్రదాయ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని, యువతలో భక్తి భావన పెంపొందించడంలో ఇటువంటి ఉత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం పంపిణీ ...



**రుద్రూర్, మే 5 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని చెరువులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, కర్క అశోక్, వార్డు మెంబర్లు ఆమంద్ వెంకటేష్ , శివ, నాయకులు బర్ల చిట్టి, వడ్ల నరేష్, ఇందూర్ కార్తీక్, సాయి లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జక్రాన్ పల్లి సబ్ స్టేషన్ లో 0.8 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం డి





జక్రాన్ పల్లి , మే 5 ( ప్రజా జ్యోతి ) నిజామాబాద్ సర్కిల్ లో టీజీ ఎన్పీడీసీఎల్ ద్వారా స్థాపించబడిన తొలి సౌర విద్యుత్ ప్లాంటు సేవలను సీఎం డి కర్నాటి వరుణ్ రెడ్డి ప్రారంభించారు . మంగళవారం నిజామాబాద్ సర్కిల్ డిచ్పల్లి డివిజన్ పరిధిలోని 33/11 కెవి జక్రాన్ పల్లి సబ్ స్టేషన్ లో 0.8 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటును మంగళవారం టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ ..0.8 మెగావాట్ (ఏసి) సామర్థ్యం గల గ్రౌండ్ మౌంటెడ్ సౌర ఫోటో వోల్టాయిక్ విద్యుత్ ప్లాంటు ఏప్రిల్ 11న సాంకేతికంగా చార్జ్ చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించామని చెప్పారు నిరంతర విద్యుత్ ఉత్పత్తి కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అత్యవసర పరిస్థితుల్లో పట్టణ పిదర్లకు విద్యుత్ సరఫరా చేయగల సామర్థ్యం ఉంటుందని కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి అవుతుందని చెప్పారు . విద్యుత్ గ్రీడుకు సుమారు 43 అంపియర్లు లోడ్ ఇంజెక్ట్ చేస్తున్నామని చెప్పారు . పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచుతూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి టిజిఎన్పిడిసిఎల్ ముందడుగు వేస్తుందని వివరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఈ / కన్స్ట్రక్షన్ / నిజామాబాద్ డి వెంకటరమణ , డి ఈ / ఆపరేషన్స్ / డిచ్ పల్లి హరిచంద్ , ఏడీఈలు తోట రాజశేఖర్ , ఆర్ బాలేష్ కుమార్ , కె నటరాజ్ , బాలచందర్ , ఏఈలు డి ప్రవీణ్ కుమార్ , ఏ కాశీనాథ్ , సాయిలు , భవిత , ఎం ఆర్ టి ఆపరేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు .

## అయ్యప్ప ఆలయం లో మాసపూజ అన్నదాన సత్రంలి

అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అయ్యప్ప ఆలయ కమిటీ



**ప్రజా జ్యోతి,బాల్కొండ** బాల్కొండ గ్రామానికి చెందిన పల్లికొండ సునంద శ్రీవర్ధన్ లు అన్నదాతలు గా వ్యవహారించారు.ఆలయ పూజారి గణేష్ జోషి ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించారు. ఆలయాకమిటి అధ్యక్షులు మల్లెపూల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఆలయ చైర్మన్ సి హెచ్ కిషన్, ఉపాధ్యక్షులు జనార్దన్, కోశాధికారి అంబటి నవీన్, కార్యదర్శి రవీన్ ప్రసాద్, కమిటి సభ్యులు మెడికల్ నరేందర్, లింగాగౌడ్,తౌట్ గంగాధర్, బూసం సత్యనారాయణ, సాయినాథ్, కోటగిరి రమేష్,శ్రీకర్, కుందారపు శ్రీనివాస్,శ్యామ్ నర్సయ్య, అర్జున్, శ్రీపాదసంతోష్, శ్రీతేజ్, నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ మేస్త్రీలతో అవగాహన సదస్సు నిర్వహించిన సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్



**జక్రాన్ పల్లి , మే 5 ( ప్రజా జ్యోతి )** జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మంగళవారం భవన నిర్మాణ మేస్త్రీలతో అవగాహన సదస్సు నిర్వహించిన సర్పంచ్ రొయ్యల లాస్య ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఎలాంటి ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టరాదని స్పష్టం చేశారు ముందు అనుమతి తీసుకోవాలని ప్రతి ఒక్కరికి బాధ్యత అని తెలిపారు అలాగే డ్రైనేజీ వెలుపల ఎలాంటి మెట్లు గాని గోడలు గాని లేదా ఇతర నిర్మాణాలు చేపట్టరాదని సూచించారు ఇలా చేయడం వల్ల డ్రైనేజీ నీటిపారుదల సమస్య ఇబ్బందులు ఏర్పడెఅవకాశం ఉందని అన్నారు గ్రామాన్ని పరిశుభ్రంగా అందంగా తీర్చిదిద్దెందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు నిర్మాణ పనులు చేపట్టే మేస్త్రీలు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు గ్రామ ప్రజల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్టు వినోద్ , వార్డు సభ్యులు గాజుల శేఖర్ , పంచాయతీ సెక్రెటరీ దివ్య , ఆశా వర్కర్ వనిత , కారోబార్ గంగా మోహన్ , భవన నిర్మాణ మేస్త్రీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# గాంధారిలో వరి కొనుగోలు కేంద్రంపై ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

**గాంధారి, మే 05 (ప్రజాజ్యోతి )** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆర్డీవో ప్రభాకర్ స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం గాంధారి మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించిన ఆర్డీవో, కొనుగోలు విధానం సజావుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సుమారు 40,800 కిలోల వరి శుభ్రపరిచి కాంటా



వేయడం జరిగిందని వెల్లడించారు. ఈ ప్రక్రియ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఇక జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్ల విషయానికొస్తే, వాటి కోసం కూడా త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ మేరకు మార్క్‌ఫెడ్ అధికారులతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. త్వరలోనే ఆయా పంటల కాంటాలు ప్రారంభమవుతాయని రైతులకు హామీ ఇచ్చారు.రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సహకరిస్తే కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయవచ్చని ఆయన సూచించారు.ఈ తనిఖీలో గాంధారి తహసీల్దార్ రేణుక చౌహన్‌తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారిణి, రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సొసైటీకి పాలకవర్గాల తిరిగి కొనసాగింపు

బాధ్యతలు స్వీకరించిన చైర్మన్లు,డైరెక్టర్లు





**నాగిరెడ్డిపేట్,మే5(ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో గతంలో బాధ్యతలు తీసుకున్న సొసైటీ పాలకవర్గాలు తిరిగి పాలకవర్గాన్ని కొనసాగించాలని ఆదేశించడంతో ప్రభుత్వం చేసిన సూచన మేరకు నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్,మాల్తుమ్మెద సొసైటీలలో మంగళవారం సొసైటీ చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించారు.గత సంవత్సరం డిసెంబర్ 19వ తేదీన సింగిల్ విండో పాలకవర్గాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయమై పలువురు సింగిల్ విండో చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించడంతో, తిరిగి పాత పాలకవర్గాలకు పదవి బాధ్యతలు అప్పగించాలని హైకోర్టు తీర్పు నివ్వడంతో, జిల్లా సహకార సంఘాధికారి రామ్మోహన్ రావు ఆదేశాల మేరకు మంగళవారం చైర్మన్ తో పాటు పాలకవర్గం సభ్యులు పదవి బాధ్యతలను స్వీకరించారు.తాండూర్ సింగిల్ విండో చైర్మన్ గా తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించిన ఆకిడి గంగారెడ్డిని రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మురళి,సందీప్, డైరెక్టర్లు బాబురావు, సంగయ్య, స్వరూప, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, నాయకులు సంజీవులు,హనుమంత్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## సొసైటీలకు మళ్లీ పాత పాలకవర్గాలే

గాంధారిలో చైర్మన్, డైరెక్టర్ల బాధ్యతల స్వీకరణ





**గాంధారి, మే 05 (ప్రజాజ్యోతి )** రాష్ట్రంలోని సహకార సంఘాల పాలకవర్గాల అంశంలో నెలకొన్న అనిశ్చితికి ముగింపు పలుకుతూ, పాత కమిటీలను తిరిగి కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలులోకి వచ్చింది. ఈ మేరకు మంగళవారం గాంధారి మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్, డైరెక్టర్లు మళ్లీ బాధ్యతలు స్వీకరించారు.గత ఏడాది డిసెంబర్ 19న ప్రభుత్వం సింగిల్ విండో పాలకవర్గాలను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పలువురు చైర్మన్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, వాదనలు పరిశీలించిన హైకోర్టు పాత పాలకవర్గాలనే కొనసాగించాలని తీర్పు వెలువరించింది. అనంతరం జిల్లా సహకార శాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా బాధ్యతల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది.ఈ నేపథ్యంలో గాంధారి సొసైటీలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, వైస్ చైర్మన్ ఉదల్ సింగ్ తిరిగి తమ పదవులను చేపట్టారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి సాయిలు, సర్పంచ్ రేణుక--సంజీవ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ సాయికుమార్ మాట్లాడుతూ, న్యాయస్థానం తీర్పు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ రైతుల సంక్షేమం, సహకార వ్యవస్థ బలోపేతం కోసం తమ కమిటీ కృషి కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు, సిబ్బంది పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మన ఊరు. మా భద్రత. మన బాధ్యత ఈ కార్యక్రమాన్ని సిసిఎస్ ఏసీపీ మస్తాన్ అలీ నిర్వహించారు.




**ప్రజా జ్యోతి బోధన్ మే.. 5..** బోధన్ పట్టణంలోని బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మన భద్రత అనే కార్యక్రమాన్ని సిసిఎస్ ఎసిపి మస్తాన్ అలీ ఈ కార్యక్రమం నిర్వహించారు ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ జువెలరీ షాపులు యజమానులు సెక్యూరిటీ గార్లను నియమించుకోవాలని మీటింగ్ అరేంజ్మెంట్ చేయడం జరిగింది అలాగే సీసీ కెమెరా మెయింటెనెన్స్ చేయాలి సెక్యూరిటీ కార్డును పెట్టుకొని 24 గంటలు ప్రభుత్వంగా ఉండాలి అలారం వ్యవస్థ పెట్టుకోవాలి అప్పుడే తమ షాపులకు సేఫ్టీ ఏర్పడుతుందని ఆయన అన్నారు. అనంతరం సిఐ వెంకట్ నారాయణ మాట్లాడుతూ మన కాలనీ భద్రత మన బాధ్యత ట్రాక్ నియమాలను పాటించాలి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి ప్రతి కాలనీలో సిసి కెమెరాలు ఉండాలి అలాగే జ్యువెలరీ షాప్ ల యజమానులు మీరు మీ షాప్ లో సేఫ్టీ కోసం సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని ఇక్కడికి వచ్చిన వారందరికీ తెలియజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిసిఎస్ ఏసిపి మస్తాన్ అలీ పోదు నీ సిపి శ్రీనివాస్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ ఎస్సై భాస్కరాచారి ఇతర పోలీస్ సిబ్బంది హాజరైనట్లు వారు తెలియజేశారు

## కొండూరు ఐకెపి సెంటర్ ను పరిశీలించిన తహసిల్దారు



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 5** సిరికొండ మండల మంగళవారం కొండూరు ఐకెపి కేంద్రాన్ని తహసిల్దార్ రవీందర్రావు సందర్శించారు సెంటర్లో సమస్యలు, ఎంట్రీ రికార్డులు, ట్రాక్ సీట్లు సమగ్రంగా పరిశీలించారు. పనితీరు తెలుసుకొని సిబ్బందికి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు సిబ్బంది గన్ని బ్యాగుల కొరత, లారీల కొరత ఉందని తాసిల్దార్ కి విన్నవించారు త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని తాసిల్దారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎం సువర్ణ సీసీ రాజేందర్ సి ఏ లు అలాగే రైతులు పాల్గొన్నారు

## చెరువు పూడికతీత పనులకు శ్రీకారం

గాంధారిలో 220 మంది కూలీలతో ప్రారంభం

గరిష్ట వేతనం అందేలా చర్యలు- ఎంపీడీఓ రాజేశ్వర్



**గాంధారి, మే 05 (ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని ఎం.ఐ చెరువు పునరుద్ధరణకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు మంగళవారం గాంధారి గ్రామ పంచాయతీ పరిధిలో చెరువు పూడికతీత పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఈ పనులకు గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది.పనుల కోసం మొత్తం 220 మంది కూలీలు పాల్గొని చెరువు పూడికతీతలో నిమగ్నమయ్యారు. కూలీలకు పనుల ప్రాముఖ్యతను వివరించిన అధికారులు, గరిష్టంగా ?307 వరకు వేతనం అందేలా గ్రూపుల వారీగా పనుల కేటాయింపు చేసినట్లు తెలిపారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పని ప్రదేశంలో అన్ని వసతులను కల్పించారు. కూలీలకు సేద తీరేందుకు నీడ వలలు, చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర చికిత్స కోసం ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచారు. వడదెబ్బ నివారణ కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక--సంజీవ్ యాదవ్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## శబ్దిపూర్ గ్రామంలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ రేకులపల్లి పద్మ

వేసవి వేడిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం




**కామారెడ్డి, రూరల్ మే 5 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ ఘనంగా ప్రారంభించారు. మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామస్తులకు చల్లని తాగునీరు అందించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ, వేసవి కాలంలో గ్రామ ప్రజలు ఎండ తీవ్రతకు గురికాకుండా అవసరమైన తాగునీటి సౌకర్యాలు కల్పించడం గ్రామ పంచాయతీ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ లింగం, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌ను అభినందించారు.

## కోటగిరి మండల్ టాపర్ కు సైకిల్ బహుకరణ...



**కోటగిరి, మే 5, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలో ఉతిర్నత సాధించిన ఏడ్డడి అబిలాష్ ప్రభుత్వ పాఠశాల మండల టాపరుగా ర్యాంక్ సాధించిన విద్యార్థి కి కోనేరు ట్రస్టుబుల్ అధినేత ఎన్నారై కోనేరు శశాంక్ చేతుల మీదుగా సైకిల్ ను బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి ర్యాంక్ సంపాదించే ప్రతి విద్యార్థికి మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారికి తగిన సహాయం చేస్తామని వారు తెలిపారు అలాగే.ప్రభుత్వ పాఠశాలలో పదో వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థుల కు పరీక్ష ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు. మండల్ టాపర్గా ర్యాంక్ సాధించిన విద్యార్థికి సైకిల్ అందజేయ డం జరుగుతుందని తెలియజేయడం తో జేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి 508 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల మండల్ టాపర్గా గెలుపొందిన అభిలాష్ కు విద్యార్థికి నేడు సైకిల్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు శాలువా తో సత్కరించి కష్టపడి చదివే పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎప్పటికీ ఉండాలని వారు వారిని కోరారు. అలాగే కష్టపడి చదివి ర్యాంకు సంపాదించే ప్రతి విద్యార్థులకు మేము ఎల్లవేళలా తోడు ఉంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేముల నవీన్, రుద్రర్ మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ, ప్రకాష్ పటేల్, పబ్బ శేఖర్,శ్రీనివాస్ మామిడి సాయిలు తదితరులు పాలుగోన్నారు.

## ఇస్రోజీవాడి గ్రామంలో బోరు మోటర్ రిపేర్

సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో పనులు పూర్తి



**కామారెడ్డి రూరల్ మే 5 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామ 1వ వార్డులో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా బోరు మోటర్‌ను రిపేర్ చేయించి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ప్రజల అవసరాలపై తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ కృషి చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బోరు మోటర్ మరమ్మతులతో స్థానికులకు తాగునీటి సరఫరా సక్రమంగా అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతూ ప్రజల మౌలిక వసతుల మెరుగుదలకు కట్టుబడి ఉన్నామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ అనుమతులపై స్పష్టత లేకున్న ప్లే స్కూల్‌లపై అప్రమత్తంగా ఉండాలి:

తల్లిదండ్రులకు విద్యాశాఖ సూచన



**కామారెడ్డి రూరల్, మే 5 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో నిర్వహణలో ఉన్న "స్వాగో బాల్యం ప్లే స్కూల్"కు సంబంధించిన ప్రభుత్వ అనుమతుల అంశంపై తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని మండల విద్యాశాఖ కార్యాలయం సూచించింది. పిల్లలను ఏ విద్యాసంస్థలోనైనా చేర్పించే ముందు ఆ సంస్థకు సంబంధిత ప్రభుత్వ గుర్తింపు, రిజిస్ట్రేషన్, భద్రతా ప్రమాణాలు, అనుమతి పత్రాలు ఉన్నాయో లేదో పూర్తిగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు కేవలం ప్రకటనలు లేదా హామీల ఆధారంగా కాకుండా, విద్యాసంస్థ చట్టబద్ధతపై పూర్తి సమాచారం సేకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏదైనా విద్యాసంస్థ అనుమతులపై సందేహాలుంటే నేరుగా మండల విద్యాశాఖ కార్యాలయంలో విచారణ చేసి ధృవీకరించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుస్తున్న విద్యాసంస్థలకే ప్రాధాన్యం ఇవ్వాలని, పిల్లల భద్రత, విద్యా ప్రమాణాలు మరియు భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు తెలిపారు.ఈ మేరకు కామారెడ్డి ఎంఈఓ కార్యాలయం తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసింది.

## జూనియర్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం



**కామారెడ్డి టౌన్ మే 5 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి లో 2026 -27 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభించబడినవి. ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇంప్రూవ్మెంట్ రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి యందు అడ్మిషన్స్ తీసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ జయకుమారి తెలియజేశారు. ఉచిత విద్య కళాశాలలో అందించబడును, విద్యార్థులందరికీ ఉచిత పుస్తకాలు అందజేయబడును కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఇసిసి, తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ మీడియం లో కళాశాల యందు సీట్లు కలవు మరియు ఒకేషనల్ కోర్సులు ఎం పి హెచ్ డబ్ల్యు,ఎం ఎల్ టి,ఏసీఈ కోర్సులు కూడా నిర్వహించబడుతున్నయి కావున విద్యార్థులందరూ కూడా కళాశాలకు హాజరై అడ్మిషన్స్ తీసుకోగలరు. అని తెలిపారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా, షబ్బీర్ అలీ నివాసం వద్ద ఉన్న చౌక ధరల దుకాణంలో "ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ లబ్ధిదారులకు స్వయంగా చీరలు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది. ప్రతి కుటుంబానికి అండగా నిలబడి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మా ప్రభుత్వ ధ్యేయం. ఇంద్రమ్మ చీరల వంటి పథకాలు కేవలం వస్త్రాలు ఇవ్వడం మాత్రమే కాదు, ప్రతి మహిళకు గౌరవాన్ని అందించడమే లక్ష్యం, అని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రస్తావిస్తూ, ఇంద్రమ్మ ఇండ్లు, 2బిహెచ్కే గృహాలు, పెన్షన్ పథకాలు, రైతులకు మద్దతు -- ఇలా ప్రతి వర్గానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పనిచేస్తోంది. కామారెడ్డి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాం," అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, కౌన్సిలర్లు షేరు, అన్వార్, వాజీద్, సిద్దిక్, గంప ప్రసాద్ తదితరులతో పాటు ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ సహా పలువురు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీలో గునపం- గొడ్డలి రాజకీయాలు

**విజయవాడ :** వైసీపీ రాజకీయ వ్యూహాలు ఏంటో కానీ స్పందించాల్సిన వాటి మీద చాలా లేటుగా రియాక్ట్ అవుతారని అంటారు. అప్పటికే జరగాల్సినది జరిగిపోతుందని కూడా పార్టీలోనూ అంతర్మథనం చెందుతూ ఉంటారు. ప్రభుత్వంలో ఉన్నపుడు కానీ అంతకు ముందు విపక్షంలో ఉన్నపుడు కానీ ప్రత్యర్ధులు చేసే ఘాటు విమర్శల మీద వెంటనే రియాక్ట్ కాకపోవడం వల్ల భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చిందని వైసీపీ నేతలు గుర్తు చేసుకుంటూ ఉంటారు. రాజకీయాల్లో టైం టైమింగ్ ఈ రెండూ చాలా ముఖ్యం. ఈ విషయంలో వైసీపీ ఎపుడూ వెనకబాటుతోనే ఉంటోంది అని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ వైసీపీని విమర్శించే విషయంలో ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో సిద్ధంగా ఉంటుంది. అధికారంలో వైసీపీ ఉన్నప్పుడు అయిదేళ్ళూ జగన్ ని సైకో అంటూ వైసీపీని సైకో పార్టీ అని విపరీతంగా టీడీపీ ప్రచారం చేసింది. దానిని వైసీపీ సీరియస్ గా తీసుకోలేదు, ఫలితాలు వచ్చిన తరువాత ఏమి జరిగింది అన్నది బోధపడింది అని అంటున్నారు. ఇపుడు కొత్తగా గొడ్డలి పార్టీ అని వైసీపీకి పేరు పెట్టి టీడీపీ పెద్ద ఎత్తున జనంలోకి దానిని ప్రచారం చేస్తోంది. ఇది చాలా రోజులుగా జరుగుతోంది. అయితే వైసీపీ ఇపుడు ఆలస్యంగా మేలుకొంది. అందుకే వరసబెట్టి తమ పార్టీకి చెందిన మాజీ మంత్రుల చేత కౌంటర్లు ఇప్పిస్తోంది. ఇక మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధనరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ తమది గొడ్డలి పార్టీ అని ప్రచారం చేస్తున్న చంద్రబాబు మీద తీవ్ర విమర్శలు చేశారు. మామ పార్టీకి గునపం పెట్టి వెన్నుపోటు పొడిచింది బాబు కాదా అని ప్రశ్నించారు. ఆ మీదట ప్రతీ ఎన్నికల్లో ప్రజలకు హామీలు ఇవ్వడం వాటిని నెరవేర్చకుండా గునపంతో జనాలను వెన్నుపోటు పొడవడం కూడా బాబుకు అలవాటే అని ఆయన ఫైర్ అయ్యారు. మీ పార్టీ గునపం పార్టీ అందుకే గునపం గుర్తునే పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఆయన తరహాలో మరింత మంది మాజీ మంత్రులు నాయకులు కూడా టీడీపీ మీద విమర్శలు చేస్తున్నారు. ఈ తరహా విమర్శలు కానీ ప్రచారం కానీ న్యూట్రల్ సెక్షన్లలో తీవ్రమైన ప్రభావం చూపిస్తాయని అంటున్నారు విద్యావంతులు మేధావులు అలాగే చదువరులు ఉద్యోగస్తులు తటస్థులలో వీటి మీద చర్చ సాగుతూ ఉంటుంది. ఈ సెక్షన్లు ఎన్నికల సమయంలో కీలకంగా మారుతారు. మౌత్ పబ్లిసిటీ ద్వారా వీరి అభిప్రాయాలు మిగిలిన జనాలకు చేరి ఫలితం మీద పడుతుంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. అందుకే టీడీపీ వైసీపీ విషయంలో ఎప్పటికపుడు కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. కానీ వైసీపీ మాత్రం ఇవేమీ పట్టినట్లుగా ఉండడం వల్ల ఇబ్బంది పడుతోంది అని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. సరికొత్త విధానానికి ప్రభుత్వం శ్రీకారం.. ఇపుడు గొడ్డలి అంటే వైసీపీ గుర్తుకు వచ్చేలా ఉధృతమైన ప్రచారం సాగిన నేపథ్యంలో వైసీపీ గునపం అని వెన్నుపోటు అని టీడీపీ మీద కౌంటర్లు వేస్తోంది. మరి ఇవి జనంలోకి ఏ మేరకు వెళ్తాయి ఒక వేళ వెళ్తే ఈ రెండింటి మీద జనాలలో చర్చ జరిగి వారు ఏ వైపు మొగ్గు చూపిస్తారు అన్నది చూడాల్సి ఉంది. ఇవన్నీ పక్కన పెడితే గొడ్డలి పార్టీ అని అంటూంటే వైసీపీకి ఎక్కడో గట్టిగా గుచ్చుకుంటోంది అని అంటున్నారు. మరి వైసీపీ సున్నితత్వం మీదనే టీడీపీ దెబ్బ కొడుతూ రాజకీయ రచ్చకు తెర తీస్తోందా అన్నదే అసలైన చర్చ.

## జగనన్న టెక్‌ఫోర్స్ ప్రోగ్రాం

**విజయవాడ :** సామాజిక మాధ్యమాల్లో వైసీపీ యాక్టివిటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా సోషల్ మీడియాను గట్టిగానే వాడుతూ ఉంటుంది పార్టీ. అయితే ప్రజల మీద దాని ప్రభావం దృష్ట్యా ఇక నుంచి నెక్స్ట్ లెవల్‌కు తీసుకువెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోందట అధిష్టానం. జగన్ చేస్తున్న రైతు పరామర్శ యాత్రలు, పీపీపీపై పోరుబాట, పార్టీ పరంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు సోషల్ మీడియా ట్రెండింగ్‌లో ఉంటున్నావాటికి ఇంకా మైలేజ్ రావాల్సి ఉందని, ఆశించిన మేర రాలేదన్న అభిప్రాయం వైసీపీ పెద్దల్లో ఉందట. ఇతర అంశాలు తమ పార్టీ ట్రెండ్స్‌ను బైపాస్ చేస్తున్నాయన్న అభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది. రాజకీయ ప్రత్యర్థులు కావాలనే వేరే అంశాలను స్ట్రీమ్‌లైన్‌లోకి తీసుకువచ్చి తమకు రావాల్సిన మైలేజ్‌ను తగ్గిస్తున్నారన్న క్లారిటీకి వచ్చింది ఫ్యాన్ అధినాయకత్వం. అందుకే ఇక కేవలం సభలు, సమావేశాలతోనే సరిపెట్టకుండా టెక్నాలజీ సపోర్ట్‌తో సరికొత్త గేమ్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. దానిపేరే జగనన్న టెక్‌ఫోర్స్ ప్రోగ్రాం. సాధారణ పార్టీ కార్యకర్తలు, పార్టీకి కోర్ సింపథైజర్స్‌గా ఉంటే ఐటీ ప్రొఫెషనల్స్‌ను ఒకే తాటిపైకి తీసుకురావడమే ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డిజిటల్ నిపుణులను ఈ కార్యక్రమంలోకి ఆహ్వానించి వారి నైపుణ్యాన్ని పార్టీ కోసం వాడుకునేలా పక్కా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. దానిద్వారా సోషల్ మీడియాలో పార్టీ ప్రజెన్స్‌ను పెంచడమే కాకుండా ప్రత్యర్థుల ఆరోపణలను తిప్పికొట్టడం, అదే టైంలో? వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనుల్ని కూడా జనంలోకి తీసుకువెళ్ళాలన్న బహుళ లక్ష్యాలను నిర్దేశించుకున్నట్టు తెలుస్తోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే వైసీపీని డిజిటల్‌గా మరింత బలోపేతం చేయాటమే జగనన్న టెక్‌ఫోర్స్ లక్ష్యం. దానికి సంబంధించి ఎలాంటి ముందస్తు హడావిడి చేయకూడదని నిర్ణయించుకున్నారట. స్టార్ట్ అయినప్పటికంటే?. రిజల్ట్ వచ్చినప్పుడు ప్రోగ్రాం పేరు బయటకు రావాలనే కాన్సెప్ట్‌తో సైలెంట్ మోడ్‌లో ఆపరేషన్ మొదలుపెట్టినట్టు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఫీల్డ్ లెవల్‌లో ప్రతి మండలానికి ఒక టెక్ వాలంటీర్‌ను నియమించి.. గ్రౌండ్ నుంచి కేడర్‌కు డిజిటల్ సపోర్ట్ అందించేలా ప్లాన్ సిద్ధం చేశారు. ఆన్ లైన్ రిప్యుటేషన్ మేనేజ్మెంట్?ద్వారా సోషల్ మీడియాలో పార్టీ ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ చేసి వైసీపీకి సంబంధించిన పాజిటివ్ నేరేటివ్ అందరి కంటే ముందు ఉండేలా ప్లాన్ చేయడం ఈ ప్రోగ్రాం ప్రధాన అజెండా.

## 2027 జనాభా లెక్కల స్వీయ గణనపై సర్పంచులు, సెక్రెటరీలకు శిక్షణ కార్యక్రమం

కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం





**కామారెడ్డి, రూరల్ మే 5 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 2027 జనాభా లెక్కల స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా చేరవేయడం మరియు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార యంత్రాంగం స్వీయ గణన ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పిస్తూ, ప్రజలకు వివరాలను ఎలా తెలియజేయాలి, నమోదు ప్రక్రియలో ఎలాంటి సూచనలు ఇవ్వాలి, గ్రామ స్థాయిలో ఎలాంటి సహకారం అందించాలి అనే అంశాలపై వివరణాత్మకంగా శిక్షణ అందించారు. అధికారులు తెలిపిన ప్రకారం, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. ఈ ప్రక్రియలో భాగంగా ప్రజలు ష్ట్రజూం://ఒవ.ఎవఅంబం.ప్ర్శీజ.ఱఅవెబ్‌సైట్ ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శిక్షణలో భాగంగా వెబ్‌సైట్‌లో లాగిన్ విధానం, కుటుంబ పెద్ద పేరు మరియు మొబైల్ నంబర్ నమోదు, ఓ టి పి ధృవీకరణ, భాష ఎంపిక, జిల్లా--గ్రామ వివరాల నమోదు, లొకేషన్ మ్యాపింగ్, గృహ వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయడం, చివరగా ఎస్ ఈ ఐ డి భద్రపరచుకోవడం వంటి ప్రతి దశను వివరించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి ఈ సమాచారాన్ని చేరవేసి, ప్రజలు స్వయంగా నమోదు చేసుకునేలా సర్పంచులు, సెక్రెటరీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగం సూచించింది. జనాభా లెక్కలు ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలకు కీలకమని, ప్రతి కుటుంబం ఖచ్చితమైన వివరాలు నమోదు చేయడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీఓ త్రివేద్, మండల స్పెషల్ ఆఫీసర్ ఏఎస్వో ప్రవీణ్, సర్పంచులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారూ

## పాల్వంచ పీపీసీని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)** మంగళవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలంలోని పీఏసీఎస్ మాచారెడ్డి పరిధిలో కొనసాగుతున్న పాల్వంచ పీపీసీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుండగా, ఒక లారీ లోడింగ్ పూర్తయినట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ డీసీవో, డీఎంసీఎస్, డీసీఎస్ఓ అధికారులకు తూకం ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతుల ధాన్యం త్వరితగతిన కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సరిపడా రవాణా సౌకర్యాలు కల్పించి, రైస్ మిల్లుల వద్ద వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పీపీసీల వద్ద అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. వరి కొనుగోలు పూర్తిగా ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం చేపట్టాలని, ధాన్యసేతు యాప్‌లో కొనుగోలు వివరాలను నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. అలాగే కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని, అన్‌లోడింగ్ అనంతరం వెంటనే ట్రక్ చిట్స్ తీసుకురావాలని, ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యం, ధాన్య కుప్పలను వర్షాల నుండి రక్షించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీవో, డీసీఎస్ఓ, డీఎంసీఎస్, ఎంఎస్ఓ, ఫీల్డ్ ఆఫీసర్, తహసీల్దార్, డీటీసీఎస్, ఏఈఓ, సర్పంచ్, కార్యదర్శి, పీపీసీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బాధిత వ్యాపారులకు అండగా షబ్బీర్ అలీ!

**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి ఇందిరా చౌక్ అగ్నిప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ తక్షణ సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ముఖ్య అంశాలు: ?క్షేత్రస్థాయి పరిశీలన: ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించి, 21 మంది బాధితులను వ్యక్తిగతంగా పరామర్శించారు. ?తక్షణ ఆర్థిక సాయం: ప్రభుత్వ సాయం కంటే ముందే, మానవత్వంతో తన సొంత నిధుల నుండి ఒక్కో బాధితునికి ?8,000 చొప్పున మొత్తం ?1.70 లక్షల నగదు పంపిణీ చేశారు. ?భరోసా: "ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుంది" అని ధైర్యం చెబుతూ, పరిహారం త్వరగా అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ?ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన షబ్బీర్ అలీ పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భానుడు భగభగ కు బైపాస్ బ్రిడ్జి ఆధరమా..?




**సదాశివనగర్, మే 05 (ప్రజాజ్యోతి)** భానుడు భగభగ కు సదాశివనగర్ మండలం పద్మాజి వాడి ఎక్స్ రోడ్డు లో ప్రయాణ ప్రాంగణం లేక బైపాస్ బ్రిడ్జి కింద ప్రజలు తీవ్ర ఎండలకు తల దాచుకుంటున్నారు. పై అధికారులు స్పందించి ఇక్కడ ప్రయాణ ప్రాంగణం బస్టాండ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుచున్నారు.

## పంట మార్పిడి కృత్రిమ ఎరువుల పై అవగాహన సదస్సు

ఏవో భాను శ్రీ
శాస్త్రవేత్త షహనా
ఏఈఓ రాకేష్



**రామారెడ్డి మే 05(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మంగళవారం రైతులతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల మారిపిడి పై అవగాహన సదస్సులో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో భాగంగా శాస్త్రవేత్త షహనా మాట్లాడుతూ..! ముఖ్యంగా తెలంగాణ లో వ్యవసాయంలో అధిక యూరియా వాడకాన్ని తగ్గించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు పర్యావరణ నష్టాన్ని నివారించడానికి అవసరమైన పచ్చి రొట్టె ఎరువులు వాడాలి. యూరియాను మితిమీరి వాడటం వల్ల నేల నాణ్యత దెబ్బతింటుంది. మొత్తం పంట దిగుబడి తగ్గుతుంది మరియు భూగర్భ జలాలు కలుషితం కావడానికి దోహదపడతాయి. పర్యావరణ అనుకూలమైన నానో యూరియా వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించడం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఏవో భాను శ్రీ మాట్లాడుతూ..ఎరువులను విస్తృతంగా కాకుండా, నిర్దిష్ట పంట అవసరాల ఆధారంగా ఉపయోగించాలని నత్రజని వాడకానికి సమతుల్య విధానాన్ని రసాయనిక ఎరువులు యూరియా, డిఏపి వాడడం వల్ల భూమి గట్టిపడి, సూక్ష్మపోషకాలు తగ్గిపోతాయి. సరిచేసి భూమిని తిరిగి సారవంతం చేయడానికి పచ్చిరొట్ట ఎరువులు జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పంటలను సాగు చేసి, అవి పూతకు రాకముందే భూమిలో కలియదున్నాలి. సేంద్రియ ఎరువులు,పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్ వానపాముల ఎరువు వేప పిండి, కోళ్ళ ఎరువు వాడాలి. జీవన ఎరువులు ఎకరాకు 2 కిలోల అజోస్పైరిల్లం, పిఎస్బి (ఫాస్ఫో బ్యాక్టీరియా) ను 20 కిలోల పశువుల ఎరువులో కలిపి చల్లాలి. ఏఈఓ రాకేష్ మాట్లాడుతూ.. పంట మార్పిడి వరుసగా ఒకే పంట వేయకుండా, పప్పుధాన్యాల పంటలు పెసర, మినుము వేయడం ద్వారా నత్రజని సహజంగా అందుతుంది. అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హనుమాయల నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు రవీందర్ గౌడ్, అమ్ములు పశు పతి, ఏం సి డైరెక్టర్ రావుఫ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో ఘనంగా సీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం



**గాంధారి, మే 05 (ప్రజాజ్యోతి),** గాంధారి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో మంగళవారం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మహిళల్లో అధికంగా కనిపించే సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) నివారణకు ఈ టీకా అత్యంత ప్రభావవంతమైనదిగా వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. సాయి కుమార్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా 14 ఏళ్లలోపు పిల్లలకు ఈ టీకా తప్పనిసరిగా వేయించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి నివారణలో వ్యాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన సూచించారు. అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధులను ముందుగానే అరికట్టవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సభ్యులు,ఏ ఎన్ ఎం సిబ్బంది, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## బిజినెస్

### రుణాలు మాఫీ చేయిస్తామంటే నమ్మొద్దు..
### ప్రజల్ని అప్రమత్తం చేసిన ఆర్‌బీఐ

**ముంబై :** రుణాలను మాఫీ చేయిస్తామంటూ జరిగే తప్పుడు ప్రచారాలతో జాగ్రత్తని, ఇలాంటి మోసపూరిత హామీలను ఇచ్చే వ్యక్తులు, సంస్థలకు దూరంగా ఉండాలని ప్రజలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అప్రమత్తం చేసింది. నేరుగా లేదా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా అమాయకులను అక్రమార్కులు మోసం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సెంట్రల్ బ్యాంక్ ఒకింత ఆందోళన వ్యక్తం చేసింది. 2023 డిసెంబర్‌లోనూ ఇదే తరహా సూచనను చేశామని గుర్తుచేసిన ఆర్బీఐ.. ఈ మోసాల వల్ల సాధారణ ప్రజానీకమేగాక, సక్రమంగా నడుస్తున్న దేశీయ రుణ వ్యవస్థ సైతం గాడితప్పే ప్రమాదం ఉందన్నది. ఆర్థిక సంస్థల్ని అస్థిరపర్చడమేగాక, డిపాజిటర్ల ప్రయోజనాలూ దెబ్బతింటాయన్నది. కాబట్టి బ్యాంకులు/బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లోని బకాయిలను రద్దు చేయిస్తామన్న మాటల్ని నమ్మి, ఎవరికి ఏవిధంగానూ సొమ్మును చెల్లించరాదని ప్రజలను కోరింది. అలాగే మాయమాటలతో ఇలాంటి మోసాలకు తెగబడితే చట్టప్రకారం కఠిన శిక్షలకు అర్హులవుతారని కేటుగాళ్లను రిజర్వ్ బ్యాంక్ ఈ సందర్భంగా హెచ్చరించింది.

### గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా..?
### ఈ మూడు తప్పులు చేస్తే మీరు డేంజర్‌లో పడ్డట్లే..



బంగారం తాకట్టి పెట్టి లోన్ తీసుకోవడం అనేది ఇటీవల మరింత ఎక్కువైంది. ఖర్చులు పెరిగిపోతుండటంతో ఆర్థిక అవసరాల కోసం చాలామంది తమ ఇంట్లోని గోల్డ్‌ను తాకట్టి పెట్టి లోన్ తీసుకుంటున్నారు. మిగతా రుణాలకు చాలా ప్రాసెస్ అనేది ఉంటుంది. మంజూరు కావడానికి చాలా సమయం పడుతుంది. అదే గోల్డ్ లోన్ సులువుగా మంజూరు చేయడంతో పాటు పేపర్ ప్రక్రియ చాలా తక్కువగా ఉంటుంది. గంటలోనే బ్యాంక్ నుంచి ఈ రుణం సులభంగా పొందవచ్చు. దీంతో అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పుడు ఈ లోన్ తీసుకునేందుకు మొగ్గ చూపుతున్నారు. అంతేకాకుండా వడ్డీ కూడా చాలా తక్కువగానే ఉంటుంది.

**వడ్డీ శాతం చూసుకోండి**

ఇక ఒక్కో సంస్థ ఒక్కోలా వడ్డీ రేట్లను నిర్ణయిస్తూ ఉంటుంది. 7 శాతంతో మొదలై 29 శాతం వరకు కూడా వసూలు చేస్తున్నారు. దీంతో తక్కువ వడ్డీ ఉన్న సంస్థను ఎంచుకోండి. ఇక ప్రాసెసింగ్ ఫీజులు, వాల్యుయేషన్ ఛార్జీలు, హిడెన్ ఛార్జీల గురించి కూడా తెలుసుకోండి. ఇక సులభ రీపేమెంట్ ఆప్షన్ ఎంచుకోండి. ఈఎంఐ ద్వారా ప్రతీ నెలా చెల్లించడం లేదా బుల్లెట్ రీపేమెంట్‌ను సెలక్ట్ చేసుకోవడం లాంటివి చూసుకోవాలి. బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ద్వారా ఒకేసారి మొత్తం చివరిలో చెల్లించవచ్చు. దీంతో మీ ఖర్చులు, అవసరాలను బట్టి ఏది సెలక్ట్ చేసుకుంటారనేది నిర్ణయించుకోండి. అలాగే లోన్ టెన్యూర్ కాలం సరిగ్గా ఎంచుకోండి. 3 నుంచి 12 నెలల వరకు ఉంటుంది. దీనిని కొన్ని సంస్థలు 3 ఏళ్ల వరకు కూడా పొడిగిస్తాయి. దీంతో మీ అవసరాలకు తగ్గట్లు ఎంత కాలం అనేది నిర్ణయించుకోండి. గోల్డ్ తాకట్టు పెట్టే సమయంలో వీటన్నింటిని చెక్ చేసుకోండి. ఆ తర్వాతనే ఏ సంస్థ దగ్గర తీసుకోవాలనేది డిసైడ్ అవ్వండి.

# తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ/ముంబై :** కరెన్సీ మార్కెట్‌లో డాలర్ ముందు రూపాయి వెలవెలబోతున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. డాలర్ల సమీకరణకున్న మార్గాలను అన్వేషిస్తున్నది. నానాటికీ బలహీనపడుతున్న రూపీతో దేశీయ ఫారెక్స్ రిజర్వులు (విదేశీ మారకద్రవ్య నిల్వలు) కరిగిపోతున్నాయి మరి. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలను ఎగదోస్తున్నది. ఇది కూడా రూపాయిని అమ్మకాల ఒత్తిడికి గురిచేస్తున్నది. అందుకే దేశంలోని డాలర్ల నిల్వలను పెంచుకొనేందుకున్న మార్గాలను ఆర్బీఐ వెతుకుతున్నదని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటిదాకా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5.5 శాతం పడిపోయింది. ప్రస్తుతం ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి వద్ద నిలిచింది.



**తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు**

దేశీయ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు కూడా భారత ఫారెక్స్ రిజర్వులపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి 19 బిలియన్ డాలర్ల పెట్టుబడులను విదేశీ మదుపర్లు ఉపసంహరించుకున్నారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరి ఆఖర్లో మునుపెన్నడూ లేనివిధంగా భారతీయ ఫారెక్స్ రిజర్వులు 728.5 బిలియన్ డాలర్లను తాకాయి. అయితే మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల దెబ్బకు కేవలం 2 నెలల్లో 30 బిలియన్ డాలర్లు ఆవిరైపోయాయి. ఏప్రిల్ చివర్లో 698.5 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయని ఆర్బీఐ లెక్కలు చెప్తున్నాయి. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం విదేశీ దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. దీంతో దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ సహజంగానే ఉంటుంది. అయితే ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ రేట్లు విజృంభిస్తుండటంతో డాలర్లకు గిరాకీ ఇంకా పెరిగింది. దీంతో రూపాయికి నష్టాలు తప్పట్లేదు. రూపీ నష్టాల నివారణకు ఆర్బీఐ అటు స్పాట్, ఇటు ఫార్వర్డ్ ఫారెక్స్ మార్కెట్ లావాదేవీల్లో జోక్యం చేసుకోవాల్సి వస్తున్నది. అయినప్పటికీ గల్ఫ్ వార్.. ఆశించినంత మేర అనుకూల ఫలితాలు అందకుండా చేస్తున్నది.

**ఇదీ సంగతి..**

దేశంలో డాలర్ల నిల్వలను పెంచేందుకు నాన్-రెసిడెంట్ ఇండియన్స్ నుంచి డాలర్ల డిపాజిట్లను స్వీకరించడం, భారతీయ ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెడుతున్న విదేశీ మదుపర్లపై వేస్తున్న 5 శాతం ట్యాక్స్‌ను ఎత్తివేయడం అనే రెండు అంశాలను ఆర్బీఐ గట్టిగా పరిశీలిస్తున్నట్టు సమాచారం. డాలర్ డిపాజిట్ల స్కీమ్‌ను 2013లో చివరిసారిగా ఉపయోగించారు. తద్వారా అప్పట్లో అమెరికా వడ్డీరేట్లు సున్నాగా ఉన్న సమయంలో దాదాపు 26 బిలియన్ డాలర్లను సేకరించారు. కాగా, గత ఏడాది విదేశీ మదుపర్లు భారతీయ బాండ్లలో సుమారు 6.5 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్ని పెట్టారు. కానీ ఈ ఏడాది ఆ ఉత్సాహం కనిపించడం లేదు. ఇప్పటిదాకా సుమారు 1.1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనుకకుపోయాయి. ఇరాన్ యుద్ధం ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నది. స్టాక్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న పెట్టుబడులు కూడా ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఈ ఏడాది దాదాపు 20.6 బిలియన్ డాలర్లు వెనుకకుపోయాయి. ఈ నేపథ్యంలో పన్ను ఎత్తివేత మదుపర్లలో మళ్లీ కొత్త జోష్‌ను నింపవచ్చని ఆర్బీఐ భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

**ఫారిన్ కరెన్సీ ఆస్తులు డౌన్**

దేశీయ ఫారెక్స్ రిజర్వుల్లో కరెన్సీ ఆస్తులు పడిపోతుండటం కలవరపెడుతున్నది. బంగారం నిల్వలు పెరుగుతున్నప్పటికీ విస్తృత ప్రయోజనాలుండే ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏ) క్షీణిస్తుండటం ప్రతికూలంగా మారుతున్నది. గత నెలాఖరుకల్లా ఇంచుమించుగా 550 బిలియన్ డాలర్లుగానే ఉన్నట్టు ఆర్బీఐ లెక్కలు చెప్తున్నాయి. కరెన్సీ మార్కెట్‌లో ఆకస్మిక ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు ఎఫ్‌సీఏనే అవసరం. అలాగే ముడి చమురు వంటి కీలక దిగుమతుల చెల్లింపులకు తక్షణమే ఉపయోగపడేది కూడా ఇవే. దేశ రుణ పరపతిని పెంచడమేగాక, మదుపర్లలో విశ్వాసాన్నీ ఇనుమడింపజేస్తుంది. అందుకే ఫారెక్స్ రిజర్వుల్లో ఎఫ్‌సీఏ వాటాను పెంచుకొనేందుకే ఆర్బీఐ ఆసక్తి కనబరుస్తూ ఉంటుంది. అయితే గల్ఫ్ ఉద్రిక్తతల నడుమ డాలర్ల డిమాండ్‌తో ఎఫ్‌సీఏ వేగంగా పడిపోతున్నదిప్పుడు. అయినప్పటికీ 11 నెలల దిగుమతులకు సరిపడా రిజర్వులున్నాయనే ఆర్బీఐ చెప్తున్నది.

**రూపీఏ95.23**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మరింతగా దిగజారి జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. సోమవారం మరో 39 పైసలు నష్టపోయి తొలిసారి 95 మార్కుకు ఎగువన 95.23 వద్ద ముగిసింది. 94.95 వద్ద మొదలై అంతకంతకూ బలహీనపడింది. కాగా, పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ముడి చమురు ధరలు.. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థిక మందగమనానికి దారితీయగలదన్న భయాలున్నాయి. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 110 డాలర్ల దగ్గర కదలాడుతున్నది. అంతకుముందు 126 డాలర్లకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కరెన్సీ మార్కెట్‌లో ఈ గుబులు స్పష్టంగా కనిపిస్తున్నది. గడిచిన 2 వారాల్లో 2.32 పైసలు పతనం కావడం గమనార్హం.

# తరచుగా ఉద్యోగాలు మారితే బ్యాంకులు రుణాలు ఇవ్వవా?

అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువమంది పర్సనల్ లోన్ తీసుకుంటూ ఉంటారు. ఇటీవల ఇన్‌స్టంట్ పర్సనల్ లోన్ పేరుతో నిమిషాల వ్యవధిలోనే రుణాలను బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు మంజూరు చేస్తున్నాయి. అవసరమైన డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయగానే లోన్ అమౌంట్ నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తున్నాయి. అయితే ఏదైనా రుణం తీసుకోవాలంటే సిబిల్ స్కోర్ కీలక పాత్ర పోషిస్తుంది. మినిమం క్రెడిట్ స్కోర్ 750 లేకుండా ఏ బ్యాంక్ రుణం ఇవ్వదు. ఒకవేళ ఇచ్చినా అధిక వడ్డీ రేటు ఫిక్స్ చేస్తాయి. ఇక క్రెడిట్ స్కోర్‌తో పాటు క్రెడిట్ హిస్టరీ కూడా రుణం మంజూరులో ముఖ్యపాత్ర పోషిస్తుంది. మీరు ఇంతకముందు తీసుకున్న రుణాలను కరెక్ట్‌గా చెల్లించారా.. ? లేదా? అనేవి చూస్తాయి. ఇక ఎక్కువ జీతం, కంఫర్ట్ కోసం చాలామంది రెగ్యూలర్‌గా కంపెనీలు మారుతూ ఉంటారు. ఇటీవల బ్యాంకులు ఉద్యోగాన్ని కూడా రుణం మంజూరులో ప్రయారిటీగా తీసుకుంటున్నాయి. స్థిరంగా ఉద్యోగాలు చేసేవారికి లోన్లు త్వరగా మంజూరు అవుతాయి. ఎక్కువగా ఉద్యోగాలు మారుతుంటే ప్రక్రియ ఆలస్యం అవుతుంది. మీరు ఉద్యోగం మారిన సమయంలో కొత్త ఉద్యోగాన్ని బ్యాంకులు సెటిలింగ్ ఇన్




పీరియడ్‌గా పరిగణిస్తాయి. మీరు ఉద్యోగంలో సెటిల్ అయ్యేంతవరకు బ్యాంకులు రుణం మంజూరు చేసేందుకు ఆసక్తి చూపవు. తరచుగా మీరు ఉద్యోగాలు మారుతుంటే పర్సనల్ లోన్ పొందటంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇక మీరు పనిచేసే ఇండస్ట్రీలో ఉద్యోగ మార్పు రేటు ఎక్కువగా ఉన్నా బ్యాంకులు లోన్ ఇచ్చేందుకు ఆలోచిస్తాయి. ఇక స్టార్టప్ కంపెనీల్లో చేసేవారికి కూడా త్వరగా రుణాలు మంజూరు కావు. అదే ఎంఎన్‌సీ కంపెనీల్లో చేస్తుంటే రుణాలు వెంటనే వస్తాయి. ఇక ప్రొబేషన్ పీరియడ్‌లో ఉన్నవారికి రుణాలు బ్యాంకులు ఇవ్వవు. మీ దరఖాస్తును రిజెక్ట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రొబేషన్ కాలాన్ని అనిశ్చితి కాలంగా బ్యాంకులు పరిగణిస్తాయి. అందుకే రుణాలు ఇచ్చేందుకు వెనకడుగు వేస్తాయి. ఇక కాంట్రాక్ట్, ఫ్రీలాన్స్ ఉద్యోగాలు చేసేవారికి కూడా రుణాలు అందించవు. మీరు ఒకే సంస్థలో ఎక్కువకాలం పనిచేయడం, జీతంలో పెరుగుదల నమోదు అయితే రుణాలు వేగంగా అందిస్తాయి. మీరు ఏదైనా కొత్త ఉద్యోగం చేరితే వెంటనే రుణం కోసం దరఖాస్తు చేసుకోవద్దు. మినిమం ఆరు నెలల పాటు వేచి ఉండటం మంచిది. అంత్తకాకుండా సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ చూసుకోండి. ఆ తర్వాతనే రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడం మంచిది.

## స్పోర్ట్స్

# పంత్‌పై కెప్టెన్సీ భారం..
# స్వేచ్ఛగా ఆడనిస్తేనే లక్నోకు మంచిది..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ నాయకుడిగా, ఆటగాడిగా రిషభ్ పంత్ విఫలమవుతున్నాడు. కెప్టెన్సీ భారం వల్లనే పంత్ తన సహజ స్టయిల్లో ఆడలేకపోతున్నాడని మాజీలు అంటున్నారు. ముంబై ఇండియన్స్‌పై పంత్ సారథిగా తేలిపోయాడని కామెంటేటర్ షాన్ పొలాక్ మండిపడ్డాడు. ఈ నేపథ్యంలో పంత్‌ను కెప్టెన్‌గా తప్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. మాజీ ఆటగాళ్లు మనోజ్ తివారీ, రోహన్ గవాస్కర్‌లు అతడిని సారథిగా తప్పించాలని లక్నో యాజమాన్యానికి సలహా ఇచ్చారు. పద్దెనిమిదో సీజన్ మెగా వేలంలో రూ.27.25 కోట్ల రికార్డు ధరకు లక్నో గూటికి చేరిన పంత్ స్థాయికి తగ్గట్టు ఆడడం లేదు. కెప్టెన్‌గానూ దారుణంగా విఫలమవతున్నాడీ టీమిండియా స్టార్. అతడి సారథ్యంలో ఎల్ఎస్‌జీ 23 మ్యాచుల్లో కేవలం ఎనిమిదింటిలోనే గెలుపొందింది. పంతొమ్మిదో సీజన్‌లో లక్నో అట్టడుగున నిలవడంలో పంత్ వైఫల్యాన్ని కొట్టిపారేయలేం. అందుకని.. అతడని సారథిగా తప్పించి బ్యాటర్‌గా స్వేచ్ఛగా ఆడేలా చూడాలని రోహన్ గవాస్కర్, మనోజ్ తివారీలు యజమాని సంజీవ్ గొయెంకాకు సూచించారు. 'ఒకానొక ఇంటర్వ్యూలో పంత్ లక్నోకు 10 - 15 ఏళ్లు ఆడాలని.. పలు టైటిళ్లు గెలవాలని కోరుకుంటున్నానని సంజీవ్ గొయాంకా అన్నారు. అలాంటప్పుడు కొందరు ఆటగాళ్లను ఒత్తిడి పడకుండా చూడాలి. పంత్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా? వద్దా? అనేది లక్నో యాజమాన్యం నిర్ణయించుకోవాలి. విధ్వంసక ఆటగాడైన పంత్‌ను బ్యాటర్‌గా ఆడించాలి. ఎందుకంటే ఆకాశమే హద్దుగా చెలరేగి.. ఒంటిచేత్తో మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా అతడి సొంతం. అయితే.. జట్టు ప్రదర్శన బాగా లేనప్పుడు ఆ ఒత్తిడి కెప్టెన్‌పై పడుతుంది. కాబట్టి పంత్‌ను కెప్టెన్‌గా తప్పించి స్వేచ్ఛగా ఆడేలా చూడాలి' అని క్రిక్‌బజ్‌తో గవాస్కర్ వెల్లడించాడు. మనోజ్ తివారీ మాట్లాడుతూ పంత్‌కు సారథ్యమిచ్చి.. అతడిలోని బ్యాటర్‌ను మనం మిస్సవుతున్నామని అన్నాడు. 'కెప్టెన్సీ ఒత్తిడిలో పంత్ దూకుడైన ఆటను మనం కోల్పోతున్నాం. అంతర్జాతీయ క్రికెట్లో, ఐపీఎల్‌లో ఒకప్పుడు దంచేసిన అతడు.. పంతొమ్మిదో సీజన్‌లో పరుగులే చేయడం లేదు. సో.. కెప్టెన్సీ భారం నుంచి విముక్తి లభిస్తే పంత్ తన స్టయిల్లో చెలరేగుతాడు. అది లక్నో జట్టుకు ఎంతో మంచిది' అని తివారీ వెల్లడించాడు. ఐపీఎల్ 19లో ఇప్పటివరకూ ఆడిన 7 మ్యాచుల్లో ఏడింటా ఓడిన లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించినట్టే.



### నన్ను నేను టీ20 బ్యాటర్‌గా భావించలేదు..
### తండ్రినయ్యాక చాలా మారాను..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో భారీ శతకంతో మెరిసిన కేఎల్ రాహుల్(ఖూ ఝష్టబశ్రీ) పొట్టి క్రికెట్‌లో సంచలనంగా మారాడు. ఢిల్లీ క్యాపిటల్స్ విజయాల్లో కీలకమవుతూ నిఖార్సైన టీ20 బ్యాటర్‌గా ప్రశంసలు అందుకుంటున్న రాహుల్.. తనను తాను టీ20 బ్యాటర్ అని ఎప్పుడూ అనుకోలేదని బాంబ్ పేల్చాడు. మంగళవారం సొంతడ్డపై చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌కు ముందు ఈ డాషింగ్ బ్యాటర్ టెస్టు ఆటగాడిగా తనపై పడిన ముద్ర నుంచి బయటపడిన తీరును పంచుకున్నాడు. పంతొమ్మిదో సీజన్‌లో దంచేస్తున్న కేఎల్ రాహుల్ పదేళ్ల క్రితం నాటి రోజులను గుర్తు చేసుకున్నాడు. ఒకప్పుడు తాను టెస్టు ప్లేయర్‌గానే కొనసాగానని.. కానీ, ఇప్పుడు టీ20ల్లో రాణిస్తున్నాని చెప్పాడు. సీఎస్కేతో మ్యాచ్‌కు ముందు జియోస్టార్ సూపర్ స్టార్స్ షోలో మాట్లాడిన రాహుల్.. 'పదేళ్ల క్రితం నేను టీ20 జట్టులో చోటుకు కొంత దూరంలో కూడా లేను. నాకు నేను టీ20 బ్యాటర్ అని ఎప్పుడూ భాచించలేదు. అదే సమయంలో వైట్ బాల్ క్రికెట్‌లో మంచి ప్లేయర్‌ను అని కూడా అనుకోలేదు. ఎందుకంటే నాపై టెస్టు క్రికెటర్ అనే ముద్ర ఉండేది. అయితే.. మిగిలిన ఫార్మాట్లలోనూ నిరూపించుకునేందుకు నేను వైట్‌బాల్ ఆటపై దృష్టి పెట్టాను. ఇప్పుడు ఈస్థాయికి చేరుకోవడం గర్వంగా ఉంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో నేను తప్పులు చేశాను. అదే సమయంలో కొన్ని చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాను' అని పేర్కొన్నాడు.



### బుమ్రా ఫెయిలూర్‌కు కారణమిదే: రవిశాస్త్రి



ఐపీఎల్-2026లో టీమిండియా పేస్ గుర్రం, ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా పేలవ ఫామ్ కొనసాగుతోంది. సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ బుమ్రా విఫలమయ్యాడు. తన శైలికి విరుద్ధంగా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. జస్ప్రీత్ తన నాలుగు ఓవర్ల కోటాలో 11.20 ఏకానమీ రేటుతో ఏకంగా 45 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీనియర్ పేసర్ కనీసం ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. ఈ ఏడాది సీజన్‌లో బుమ్రా మొత్తంగా కేవలం మూడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ప్రతీ సీజన్‌లో పర్పుల్ క్యాప్ రేసులో ఉండే బుమ్రా.. ఈసారి ఇలాంటి ప్రదర్శన చేయడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చానీయాంశమైంది. ఈ నేపథ్యలో టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిరంతరాయంగా మ్యాచ్‌లు ఆడటం వల్ల బుమ్రాపై వర్క్‌లోడ్ పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. అధిక పనిభారం వల్లే బుమ్రా రాణించలేకపోతున్నాడని శాస్త్రి చెప్పుకొచ్చారు. “బుమ్రా గత 12 నెలలుగా అవిరామంగా క్రికెట్ ఆడుతున్నాడు. ఈ భారీ వర్క్‌లోడ్‌తో అతడు ఐపీఎల్‌లో అడుగుపెట్టాడు. అతడు శారీరకంగా, మానసికంగా అలిసిపోయినట్లు కన్పిస్తున్నాడు. అతడు పేలవ ప్రదర్శనకు ఇది ప్రధాన కారణం. ముంబై ఇండియన్స్ బుమ్రా పట్ల జాగ్రత్త వహించాలి. రాబోయే రెండు ఏళ్లలో భారత జట్టు బిజీ షెడ్యూల్‌తో గడపనుంది. పలు టెస్టు సిరీస్‌లు, అలాగే వన్డే ప్రపంచ కప్ వంటి కీలక టోర్నమెంట్లు జరగనున్నాయి. బుమ్రా భారత జట్టకు చాలా కీలకం కాబట్టి, ముంబై మేనేజ్‌మెంట్ అతడిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలి అని” ఛాంపియన్స్ వాలీ కామెంటరీ కార్యక్రమంలో రవిశాస్త్రి పేర్కొన్నారు.



# రాత్రి పూట వద్దు

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. దాహార్తిని తీర్చుకోవడానికి పుచ్చకాయలను తింటుంటాం. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ, అది ఏ సమయంలో తింటున్నామనేదే ముఖ్యం. ముఖ్యంగా రాత్రి 7 గంటల తర్వాత ఏ రకమైన పండ్లు తీసుకోకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. పుచ్చకాయలో 94 శాతం నీరు, లైకోపీన్, పొటాషియం వంటి అద్భుతమైన పోషకాలు ఉంటాయి. అయితే, ఇది కొద్దిగా ఆమ్ల గుణాన్ని కలిగి ఉంటుంది. రాత్రి వేళ మన శరీరం విశ్రాంతి స్థితిలో ఉన్నప్పుడు ఇది జీర్ణక్రియను మందగింపజేస్తుంది. మన జీర్ణవ్యవస్థ అత్యంత చురుగ్గా ఉన్న సమయంలో (మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య) పుచ్చకాయ తినడం ఉత్తమం. ఆయుర్వేదం ప్రకారం కూడా రాత్రి పూట పుచ్చకాయ తినడం మంచిది కాదు. రాత్రి పూట మెటబాలిజం తకువగా ఉంటుంది. ఈ సమయంలో అధిక చకెర, నీరు ఉండే పుచ్చకాయ తింటే పొట్ట భారంగా అనిపించడం, గ్యాస్ పట్టేయడం లాంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయలో నీటి శాతం ఎకువ. రాత్రి పడుకునే ముందు దీన్ని తింటే పదే పదే మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల నిద్రకు భంగం కలుగుతుంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో రాత్రి పూట బిర్యానీ వంటి భారీ భోజనం చేయడం ఒక సంస్కృతిగా మారింది. ఇలాంటి భారీ భోజనం తర్వాత పండ్లు తినడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐబీఎస్ లేదా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు రాత్రి పూట పుచ్చకాయకు దూరంగా ఉండాలి. చక్కరవ్యాధితో బాధపడేవారు, బరువు తగ్గాలనుకునే వారు సైతం దూరంగా ఉండటమే మేలు.

## పనీర్ శరీరానికి మేలే చేస్తుంది.. కానీ ఈ పొరపాట్లను చేయవద్దు..



శాకాహారంలో ప్రోటీన్ కోసం ఎక్కువ మంది ముందుగా గుర్తుకు తెచ్చుకునే ఆహారం పనీర్. కూరలు, స్నాక్స్, సలాడ్స్‌లో విరివిగా ఉపయోగించే ఇది పోషకాలతో నిండినదే. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే పనీర్‌ను ఎలా వండుతాం, ఎలా నిల్వ చేస్తాం, ఎంత మోతాదులో తీసుకుంటాం అన్నదానిపై దాని ప్రోటీన్ లాభం ఆధారపడి ఉంటుంది. కొన్ని చిన్న పొరపాట్లు దీని పోషక విలువలను తగ్గిస్తాయి. అధిక మంటపై పనీర్‌ను ఎక్కువసేపు వండడం ఒక సాధారణ తప్పు. అధిక ఉష్ణోగ్రత వల్ల పాలలోని ప్రోటీన్ల నిర్మాణం మారుతుంది. దీని వల్ల ప్రోటీన్ పూర్తిగా నశించకపోయినా, శరీరం దాన్ని సులభంగా గ్రహించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. అందుకే పనీర్‌ను తక్కువ మంటపై సున్నితంగా వండడం మంచిది. ఇక డీప్ ఫ్రై చేయడం కూడా మరో పెద్ద పొరపాటు. నూనెలో వేయించిన పనీర్ రుచిగా ఉన్నప్పటికీ, అది ఎక్కువ కొవ్వు, క్యాలరీలను చేరుస్తుంది. ఫలితంగా ప్రోటీన్-టు-కాలరీ నిష్పత్తి తగ్గుతుంది. అంటే ప్రోటీన్ లభించినా, అవసరానికి మించిన కొవ్వు శరీరంలో చేరుతుంది. అందుకే గ్రిల్ చేయడం, ఎయిర్ ఫ్రై చేయడం లేదా తక్కువ నూనెలో వేయించడం ఉత్తమ ఎంపికలు. మరొక ముఖ్యమైన విషయం పనీర్ నాణ్యత. మార్కెట్‌లో లభించే ప్యాకేజ్డ్ లేదా ప్రాసెస్ చేసిన పనీర్‌లో కొన్ని సందర్భాల్లో యాడిటివ్స్ ఉంటాయి, లేదా పాల ఘన పదార్థాలు తక్కువగా ఉంటాయి. అందువల్ల తాజాగా ఇంట్లో తయారుచేసిన పనీర్ లేదా నాణ్యమైన ఉత్పత్తులను ఎంపిక చేయడం మంచిది. పనీర్‌ను కేవలం మైదా లేదా రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్‌తో కలిపి తినడం కూడా ఒక పొరపాటు. ఇలాంటి ఆహారం త్వరగా ఆకలి పెరగడానికి కారణమవుతుంది. ఫలితంగా ప్రోటీన్ ఉపయోగం తగ్గుతుంది. పనీర్‌ను ఫైబర్ ఉన్న కూరగాయలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలతో కలిపి తింటే శరీరానికి మరింత ప్రయోజనం ఉంటుంది. ఇక పనీర్ నిల్వ విధానం కూడా చాలా ముఖ్యం. సరైన విధంగా నిల్వ చేయకపోతే అది త్వరగా పాడైపోవడం మాత్రమే కాదు, పోషక విలువ కూడా తగ్గుతుంది. ఫ్రిజ్‌లో నీటిలో ఉంచి రెండు రోజుల్లోపు ఉపయోగించడం మంచిది. బయట ఎక్కువసేపు ఉంచడం లేదా ఉష్ణోగ్రత మార్పులకు గురిచేయడం మంచిది కాదు. అంతేకాకుండా పనీర్ మోతాదు విషయంలో కూడా జాగ్రత్త అవసరం. సాధారణంగా 100-150 గ్రాముల పనీర్ తీసుకోవడం సరిపోతుంది. ఇందులో సుమారు 18-20 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, ఇది శరీరానికి అవసరమైన ప్రోటీన్ వినియోగాన్ని తీరుస్తుంది. ఒకేసారి ఎక్కువగా తీసుకోవడం కంటే రోజంతా విభజించి తీసుకోవడం ఉత్తమం. పనీర్ ఒక మంచి ప్రోటీన్ వనరు అయినప్పటికీ, దాన్ని ఎలా వాడుతున్నామన్నదే ముఖ్యమైనది. చిన్నచిన్న అలవాట్లను సరిచేసుకుంటే పనీర్ ద్వారా పూర్తి పోషక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యకరమైన వంట విధానాలు, సరైన మోతాదు, మంచి నిల్వ పద్ధతులను పాటిస్తే పనీర్ నిజంగా డైట్‌లో ఉత్తమ ఆహారంగా మారుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

## వ్యాయామం చేశాక కండరాల నొప్పులు వస్తున్నాయా.. అయితే ఇలా చేయండి..



వర్కౌట్ చేసిన తర్వాత చాలా మందికి కండరాల నొప్పులు వస్తూ ఉంటాయి. మంచి వ్యాయామం చేసిన ఆనందం ఉన్నప్పటికీ, మరుసటి రోజు కూర్చోవడం, నిలబడడం కూడా కష్టంగా అనిపించే స్థితి వస్తుంది. దీనినే వైద్యపరంగా డిలేయ్డ్ ఆన్‌సెట్ మజిల్ సోరెనెస్ (డూమ్స్) అని అంటారు. అయితే ఇది శరీరం బలహీనమవుతోందనే సంకేతం కాదని అసలు విషయం ఏమిటంటే కండరాలు పునర్నిర్మాణం అవుతూ మరింత బలంగా మారుతున్న ప్రక్రియలో భాగమని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే ఈ నొప్పిని తగ్గించుకోవడానికి సరైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వారు చెబుతున్నారు. వ్యాయామం చేసే సమయంలో కండరాల ఫైబర్లలో చిన్నచిన్న చీలికలు ఏర్పడతాయి. ఆ తర్వాత శరీరం వాటిని సరిచేసి కొత్త కండర కణజాలాన్ని నిర్మిస్తుంది. ఈ ప్రక్రియలో కొంత ఇన్‌ఫ్లమేషన్ (వాపు) ఏర్పడి నొప్పిని కలిగిస్తుంది. ఈ దశలో సరైన పోషకాలు అందితే నొప్పి తగ్గడమే కాకుండా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

కండరాల పునరుద్ధరణకు ప్రోటీన్ అత్యంత అవసరం. ఇది కండరాలను తిరిగి నిర్మించడంలో సహాయపడుతుంది. అలాగే కార్బోహైడ్రేట్లు శరీరానికి శక్తిని తిరిగి అందిస్తాయి. ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించడానికి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగిన ఆహారాలు ఉపయోగపడతాయి. ద్రవాలు, ఖనిజాలు కండరాలు పట్టేయడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. రోజువారీ జీవితంలో సులభంగా లభించే కొన్ని ఆహార పదార్థాలు కండరాల నొప్పిని తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు వంటి బెర్రీలు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. టార్ట్ చెర్రీ జ్యూస్ కండరాల నొప్పిని తగ్గించి శక్తి పునరుద్ధరణకు సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అలాగే సాల్మన్, మాకరెల్ వంటి ఫ్యాటి చేపలలో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండి కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పాలకూర, కేల్, మెంతికూర వంటి ఆకుకూరలు మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లను అందించి కండరాల విశ్రాంతికి దోహదపడతాయి. వ్యాయామం తర్వాత శరీరంలో శక్తి నిల్వలు తగ్గిపోతాయి. ఈ సమయంలో చిలగడదుంపలు, క్యారెట్లు వంటి ఆహారాలు శక్తిని తిరిగి అందించడమే కాకుండా కండరాల మరమ్మత్తుకు అవసరమైన విటమిన్లను అందిస్తాయి. చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్‌లో ఒమెగా-3లు, ఫైబర్, ప్లాంట్ ప్రోటీన్ సమృద్ధిగా ఉండి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీ కూడా కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు కండరాలు దెబ్బతినడాన్ని తగ్గించి శరీరానికి ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈ ఆహారాలు మాత్రమే కాకుండా సరైన మోతాదులో ప్రోటీన్, కార్బోహైడ్రేట్ల సమతుల్యం కూడా ఎంతో ముఖ్యమైనది. కండరాల నొప్పిని పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, సరైన ఆహారం ద్వారా దాన్ని తగ్గించుకోవచ్చు. ఇది శరీరం అభివృద్ధి చెందుతున్న సంకేతం కాబట్టి భయపడాల్సిన అవసరం లేదు. కాబట్టి వ్యాయామం చేసిన తర్వాత విశ్రాంతితోపాటు సరైన పోషకాహారం తీసుకుంటే త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో మళ్లీ వ్యాయామం చేయగలుగుతారని నిపుణులు తెలియజేస్తున్నారు.

## మన దేహం మధుమేహానికి చిక్కొద్దంటే!




షుగర్ వ్యాధి.. దాని పేరులోనే తీపిదనం ఉంది. కానీ ఇది తియ్యటి విషంలా మనిషి ప్రాణాలను తోడేస్తుంది. ఎందుకంటే ఈ వ్యాధి ప్రారంభం నుంచి తీవ్రమయ్యే వరకు శరీరంలో ఎలాంటి ఇబ్బందులు అనిపించవు. ఫలితంగా వ్యాధిని గుర్తించే వీలు ఉండదు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే రోగం బయటపడుతుంది. అంటే రోగికి ఏదైనా తీవ్రమైన అనారోగ్య సమస్య వచ్చినప్పుడు గానీ, లేదా శస్త్రచికిత్సలు చేసే సమయంలో గానీ షుగర్ ఉన్నట్లుగా తెలిసొస్తుంది. అంటే వ్యాధి బయటపడే సమయానికి జరగరాని నష్టం జరిగిపోతుందన్నమాట. అందుకే దీనిని వైద్య పరిభాషలో స్వీట్ పాయిజన్‌గా పరిగణిస్తారు. అసలు మధుమేహం అంటే ఏంటి? అది ఎందుకు వస్తుంది? మధుమేహం వల్ల కలిగే అనర్థాలు, అది రాకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించాల్సిన చికిత్స తదితర అంశాలపై నేటి ఊపిరిలో తెలుసుకుందాం. ప్రస్తుతం షుగర్ వ్యాధి చాలామందిలో సర్వసాధారణమైపోయింది. వ్యాధి ఉన్నట్లు తెలియకపోవడం వల్ల ఎందరో రోగులు మొదటి మూడు దశలు దాటి డేంజర్ జోన్‌లోకి వచ్చేస్తున్నారు. ఈ రుగ్మతను ప్రారంభ దశలో గుర్తించగలిగితే.. దానిని నియంత్రించవచ్చు. అంతేకాకుండా వ్యాధి వచ్చే అవకాశాలను ముందుగానే అంచనావేసి, వ్యాధి రాకుండా అరికట్టవచ్చు. కానీ, 80 శాతం మంది రోగులు మూడు దశల తర్వాతే వ్యాధి ఉన్నట్లు తెలుసుకొని ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా మధుమేహానికి మనదేశం ప్రపంచ రాజధానిగా మారింది. అవగాహన లేమి, పాశ్చాత్య ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవన శైలి తదితర కారణాలతో రోజురోజుకూ డయాబెటిస్ బాధితుల సంఖ్య పెరిగిపోతున్నది.

### రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం

మధుమేహం అనేది మన శరీరంలో మూడు రకాల పదార్థాలు పెరగడం వల్ల వస్తుంది. అవి గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్. వీటినే సాధారణ చక్కెరలుగా పిలుస్తారు. ఈ పదార్థాలు మనం తినే ఆహారంలో ఉండి తీపిదనాన్ని అందిస్తాయి. సాధారణంగా శరీరం పలు రకాల సంక్లిష్ట పిండి పదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. అయితే రక్తంలో ఉండే గ్లూకోజ్ స్థాయి పెరగడంతో 'ప్యాంక్రియాటిక్ బీటా' కణాలు ఇన్సులిన్‌ను విడుదల చేస్తాయి. విడుదలైన ఇన్సులిన్ సమక్షంలో బీటా కణాలు శక్తిని ఉత్పన్నం చేయడానికి గ్లూకోజ్‌ను వినియోగించుకుంటాయి. ఇక ఫ్రక్టోజ్ విషయానికి వస్తే ఇది పండ్లలో, తీపి పానీయాలు, చల్లని పానీయాలలో లభిస్తుంది. ఫ్రక్టోజ్ వల్ల ఊబకాయం, కాలేయంలో కొవ్వు, ఇన్సులిన్ నిల్వలు పెరుగుతాయి.

సుక్రోజ్ మనం వినియోగించే సాధారణ చక్కెర. ఇది చెరుకు నుంచి తయారవుతుంది. ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు ఉంటాయి. ఈ మూడు పదార్థాలు ఒక గ్రాముకు సమాన మోతాదులో క్యాలరీలను అంటే శక్తిని విడుదల చేస్తాయి. శరీరంలో అధికంగా శక్తి విడుదల కావడంతో అది కొవ్వుగా మారి పేరుకుపోతుంది. ఫలితంగా శరీరంలోని ప్రధాన భాగాలైన గుండె, కిడ్నీలతో పాటు కండరాలకు రక్తం సరఫరా సన్నగిల్లుతుంది. అంతే కాకుండా కొవ్వు పెరిగిపోవడంతో ఊబకాయం కూడా వచ్చేస్తుంది. శరీరంలో తీపి పదార్థాల వల్ల అధికశక్తి విడుదల అవుతున్నందున ఈ వ్యాధిని చక్కెర వ్యాధి లేదా మధుమేహ వ్యాధి అని పిలుస్తారు.

### డయాబెటిస్ 2 రకాలు

ప్రధానంగా డయాబెటిస్ రెండు రకాలు. అందులో ఒకటి టైప్-1 డయాబెటిస్, రెండోది టైప్-2 డయాబెటిస్. ఎక్కువ మందిలో కనిపించేది టైప్-2 డయాబెటిసే. హార్మోన్లలో మార్పుల వల్ల కొంతమంది గర్భిణుల్లో షుగర్ స్థాయులు పెరిగే అవకాశాలు ఉంటాయి. ఈ విధంగా గర్భధారణ సమయంలో డయాబెటిస్ రావడాన్ని జస్టేషనల్ డయాబెటిస్ అంటారు. టైప్-1 డయాబెటిస్: ఇది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి. అంటే రోగి శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ ప్యాంక్రియాస్‌లోని ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలపై పొరపాటున దాడి చేసి, వాటిని నాశనం చేస్తుంది. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోయి శరీరంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. టైప్-1 డయాబెటిస్‌కు కచ్చితమైన కారణాలు చెప్పలేం. జెనెటికల్‌గా కానీ, కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్ల కారణంగా కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం లేకపోలేదు. టైప్-2 డయాబెటిస్: ప్రస్తుతం ఉన్న డయాబెటిస్ రోగుల్లో 90 శాతం మంది టైప్-2 బాధితులే. జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగానే దీని బారినపడుతున్నారు. ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేనప్పుడు లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సమగ్రంగా వినియోగం కాకపోవడం వల్ల టైప్-2 డయాబెటిస్ వస్తుంది. అంతేకాకుండా ఊబకాయం వల్ల కూడా ఇది సంభవిస్తుంది. దీనివల్ల చిన్న రక్తనాళాలు, పెద్ద రక్తనాళాలు ప్రభావితం అవుతున్నాయి. మన భారతీయులకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ అధికంగా ఉంటుంది. టైప్-2 డయాబెటిస్ కారణంగా సెంట్రల్ ఒబేసిటీ అధికంగా వస్తుంది. అంటే పొట్ట వద్ద ఎక్కువగా కొవ్వు పెరుగుతుంది. దీనివల్ల విసరల్ ఫ్యాట్ కూడా అధికంగా పేరుకుపోతుంది. ఇదిలా ఉండగా ఊబకాయం లేకుండా సన్నగా ఉన్నవారిలో కూడా డయాబెటిస్ వస్తున్నది. దానికి కారణం విసరల్ ఫ్యాట్ అనేది ఎక్కువగా ఉండటమే.

### డయాబెటిస్ రావడానికి ప్రధాన కారణాలు

వంశపారంపర్యంగా. జీన్ ఎన్విరాన్‌మెంట్ ఇంటరాక్షన్ (ఏపీ జెనెటిక్స్). వ్యాయామం లేకపోవడం. పిండి పదార్థాలు ఎక్కువగా, ప్రొటీన్‌లు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం.

జీన్ డైల్యూషన్ లేకపోవడం.. అంటే ఒకే తెగకు చెందిన వారిని వివాహం చేసుకోవడం వల్ల జన్యువులు మరింత బలపడతాయి. అదే ఒక తెగ వారు మరో తెగకు చెందిన వారిని వివాహం చేసుకోవడం వల్ల జీన్ డైల్యూషన్ జరుగుతుంది. జీన్ డైల్యూషన్ వల్ల డయాబెటిస్ ముప్పు తగ్గుతుంది. డయాబెటిస్ వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా కాలేయం, కిడ్నీ, గుండె లాంటి ప్రధాన అవయవాల వద్ద కొవ్వు పేరుకుపోతుంది. దీనివల్ల ఈ అవయవాలు దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మన దేశంలో 10.5 శాతం ప్రివిలెన్స్ ఆఫ్ డయాబెటిక్ ఉండగా తెలంగాణలో 18 శాతంగా ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అధికంగా ఉంటున్నది. డయాబెటిస్‌ను నియంత్రణలో పెట్టకపోతే అది రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది. చిన్న రక్తనాళాలపై ప్రభావం చూపితే కళ్లు, కిడ్నీలు దెబ్బతింటాయి. పెద్ద రక్తనాళాలు ప్రభావితం అయితే గుండె, పాదాలు దెబ్బతింటాయి.

### అందుబాటులో ఉన్న చికిత్స

ఇప్పుడు కొత్తగా వచ్చే మందులు విసరల్ ఫ్యాట్, బరువు తగ్గడానికి బాగా పనిచేస్తున్నాయి. ఈ మందులతో 22 శాతం వరకు బరువును తగ్గించవచ్చు. ఈ విధంగా బరువు తగ్గితే డయాబెటిస్ రివర్సల్ గానీ, రెమిషన్ అవ్వడానికి అవకాశం ఉంది. సాధారణంగా బరువు తగ్గితే విసరల్ ఫ్యాట్ అనేది తగ్గుతుంది. అందువల్ల డయాబెటిస్ వల్ల వచ్చే కాంప్లికేషన్స్‌ను నివారించవచ్చు. హెల్త్ స్క్రీనింగ్ అనేది కనీసం 30 ఏండ్ల వయసు నుంచే మొదలుపెట్టాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో 20 ఏండ్ల వారికీ డయాబెటిస్ వస్తున్నది. ప్రీ-డయాబెటిస్ నుంచి డయాబెటిస్ కిందకు మారడానికి సుమారు 4 సంవత్సరాల సమయం పడుతుంది. చాలా మందిలో ప్రీ-డయాబెటిస్‌లోనే గుండె సమస్యలు మొదలవుతాయి. అయితే ప్రీ-డయాబెటిస్‌లో నియమాలు పాటించినవారు రివర్సల్‌కు వెళ్లిపోతారు. పాటించని వారు

# 'తండ్రి లాంటి వ్యక్తిని కోల్పోయా' మోహన్ బాబు ఎమోషనల్




టాలీవుడ్ నటుడు, హీరో మోహన్ బాబు ప్రస్తుతం నాని హీరోగా వస్తోన్న ది ప్యారడైజ్ మూవీలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో అభిమానులను మెప్పించనున్నారు. ఇటీవలే మోహన్ బాబు క్యారెక్టర్ సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో మోహన్ బాబు లుక్ అదిరిపోయింది. దాదాపు 32 ఏళ్ల తర్వాత విలన్ పాత్రలో కనిపించనుండడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా ఆగస్టు 21 ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా సంగతి పక్కనపెడితే మోహన్ బాబు డైరెక్టర్స్ డే 2026 ఈవెంట్‌కు హాజరయ్యారు. దివంగత దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు ఆసక్తికర కామెంట్స్ చేశారు. దాసరి నారాయణరావును తలచుకుని ఎమోషనలయ్యారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన బర్త్ డేను మనం సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ.. చాలా బాధకరమైన రోజేనని అన్నారు. తండ్రి లాంటి వ్యక్తిని నేను కోల్పోయాననే బాధ నాకు జీవితమంతా ఉంటుందని తెలిపారు. ఎక్కడో ఉన్న నన్ను ఇండస్ట్రీకి తీసుకువచ్చి మోహన్‌బాబుగా ఈ స్థాయికి తీసుకొచ్చారని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జనరేషన్ వాళ్లకు చాలామందికి డైరెక్టర్ అనే పదానికి అర్థం తెలియదు.. దర్శకుడు అనే పదానికి సరైన అర్థం చెప్పిన ఏకైక వ్యక్తి దాసరి నారాయణరావుగారే అన్నారు.

# క్రిస్టోఫర్ నోలన్ 'ద ఒడిస్సీ' తెలుగు ట్రైలర్



క్రిస్టోఫర్ నోలన్ పేరు చెబితే మూవీ లవర్స్ ఎగ్జైట్ అయిపోతారు. ఎందుకంటే ఈ దర్శకుడు తీసే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒక పట్టానా అర్థం కావనే కామెంట్స్ వినిపిస్తాయి గానీ సూపర్ హిట్ అవడంతో పాటు వేల కోట్ల కలెక్షన్స్ గ్యారంటీ. ఈయన చేసిన లేటెస్ట్ మూవీ 'ద ఒడిస్సీ'. జూలై 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ కొత్తది రిలీజ్ చేశారు. ఇది విజువల్ వండర్‌లా ఉంటూ మూవీపై హైప్ పెంచుతోంది. ఒడియన్ అనే రాజు జీవితం ఆధారంగా ఈ సినిమా తీశారు. ఇందులో ఒడియన్ పాత్రలో మ్యాట్ డామన్, పెనెలోపీగా అన్నా హాత్వే, టెలిమాకస్‌గా టామ్ హోలండ్ కనిపించనున్నారు. రాబర్ట్ ప్యాటిన్‌సన్, ఛార్లెజ్ థెరోన్ కూడా కీలక పాత్రలు చేశారు. ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లోనూ ఈ మూవీని డబ్బింగ్ చేసి రిలీజ్ చేయబోతున్నారు. పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో మొత్తం షూటింగ్ పూర్తి చేయడం విశేషం. ట్రైలర్ బట్టి చూస్తే ఒడియన్ అనే రాజు, ఓ యుద్ధంలో పాల్గొనేందుకు తన రాజ్యాన్ని, భార్య కొడుకుని వదిలి మరో చోటకు వెళ్తాడు. యుద్ధం గెలిచి తిరిగొస్తుంటే సముద్రంలో ఇతడి సైన్యం ప్రయాణిస్తున్న ఓడ ప్రమాదానికి గురవుతుంది. కానీ ఒడియన్ రాజు ప్రాణాలు దక్కించుకుంటాడు. తర్వాత ఏమైంది? భార్య-కొడుకుని కలిశాడా అనేది మిగతా స్టోరీ. ప్రాచీన కవి హోమర్ రాసిన 'ద ఒడిస్సీ' పుస్తకం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు.



# 'జన నాయగన్'కి శాపమే వరమైంది.. కనక వర్షం గ్యారెంటీ!

ఏది జరిగినా మన మంచికే అనుకునే మనసు ఉంటే...ప్రతి కష్టం ఒక పాఠం అవుతుంది... ప్రతి ఓటమి ఒక అవకాశంగా మారుతుంది. ఇప్పుడు దళపతి విజయ్ విషయంలో ఇదే జరిగింది. ఎన్నికల ముందు ఆయనకు వరుస ఇబ్బందులు ఎదురయ్యాయి. భార్య సంగీతతో విడాకులు వివాదం.. మరోవైపు ప్రచారంలో తొక్కిసలాటలు, ఇంకోవైపు తన చివరి చిత్రం విడుదల వాయిదా పడడం.. ఇవన్నీ తట్టుకొని అలుపెరగకుండా ప్రచారం చేసి.. చివరకు రాజకీయ ప్రభంజనం సృష్టించాడు. తమిళనాడు రాష్ట్రానికి ఆయన సీఎం అయ్యే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న ఏకైక సినిమా 'జన నాయగన్' కాబట్టి.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం కూడా ఖాయమే.

**ఆలస్యమే అమృతం..**

ఆలస్యం అయితే అమృతం కూడా విషం అవుతుందంటారు. నిజమే కానీ 'జన నాయగన్' విషయంలో మాత్రం ఆలస్యమే అమృతం అయ్యేలా ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కావాల్సింది. కానీ పలు కారణాలతో వాయిదా పడింది. ఎన్నికల ముందు రిలీజ్ అయితే.. కొంతవరకు పొలిటికల్ కెరీర్‌కి కూడా ప్లస్ అవుతుందని విజయ్ భావించాడు. కానీ అది జరగలేదు. వాయిదా పడడమే కాదు.. అందులోని కొన్ని సన్నివేశాలు కూడా లీకయ్యాయి. ఓటీటీ బిజినెస్ కూడా చేజారిపోయింది. ఇక జన నాయగన్ రిలీజ్ అవుతుందో లేదో అని చాలా మంది అనుకున్నారు. కానీ నిన్నటి ఫలితాలు అందరి అంచనాలను తలకిందులు చేసింది. 108 స్థానాల్లో టీవీకే పార్టీ గెలిచి.. ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. విజయ్ సీఎం అయిన తర్వాత జననాయగన్ విడుదల అవ్వడం ఖాయం. అప్పుడు ఈ సినిమాకు వచ్చే హైప్, క్రేజ్ వేరే లెవెల్ ఉంటుంది.

# ఎట్టకేలకు శుభవార్త చెప్పిన పటాస్ ప్రవీణ్



తెలుగులో రియాలిటీ షోలతో చాలాజంటలు పాపులారిటీ సంపాదించాయి. అలాంటి వాటిలో ప్రవీణ్-ఫైమా జోడీ ఒకటి. కలిసి స్కిట్స్ చేశారు. యూట్యూబ్ వ్లాగ్స్ కూడా చేశారు. ఒకరిపై ఒకరు ప్రేమ చూపించారు. దీంతో వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారు. త్వరలో పెళ్లి చేసుకుంటారేమో అని అంతా అనుకున్నారు. కానీ ఫైమా తన జీవితంలో ప్రవీణ్ అనే మరో వ్యక్తి ఉన్నాడని అతడే తన ప్రియుడి అని సోషల్ మీడియాలో వెల్లడించింది. ఫైమాతో కలిసి నటించిన ప్రవీణ్ విషయానికొస్తే ఇప్పుడు మరో నటితో నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చాడు. పలు ఆల్బమ్ సాంగ్స్‌లో చేసిన వంశిత అనే అమ్మాయితో పటాస్ ప్రవీణ్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలని తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేశాడు. దీంతో తోటి కమెడియన్స్ కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలో పెళ్లి వార్త కూడా చెప్పే అవకాశముంది. ప్రవీణ్ పెళ్లి చేసుకోబోతున్న వంశిత.. బంధువుల అమ్మాయి అని అంటున్నారు. పటాస్ ప్రవీణ్ విషయానికొస్తే చిన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ ట్యూమర్‌తో తండ్రి కూడా చనిపోయాడు. ఇతడికి ఓ అన్న ఉన్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోబోతున్నాడు.

# 'టాక్సిక్'లో బోల్డ్ సీన్స్ వివాదం కియారా అద్వానీ క్లారిటీతో పుకార్లకు చెక్



కన్నడ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'టాక్సిక్' చుట్టూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ పాత్రకు సంబంధించిన బోల్డ్ సన్నివేశాలపై వచ్చిన వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాలో తనపై చిత్రీకరించిన కొన్ని హాట్ సీన్స్‌ను తొలగించమని లేదా మార్చాలని కియారా మేకర్స్‌ను కోరిందన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. టీజర్‌లో కనిపించిన గ్లామరస్ విజువల్స్ కారణంగా ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. దీంతో సినిమాలో ఘాటైన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయన్న అంచనాలు ప్రేక్షకుల్లో పెరిగాయి. అయితే ఈ మొత్తం ప్రచారంపై కియారా అద్వానీ స్వయంగా స్పందిస్తూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించిన ఆమె.. "నేను ఎలాంటి సన్నివేశాల విషయంలోనూ మార్పులు కోరలేదు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమైన పుకార్లే" అని పేర్కొంది. దీంతో ఈ వివాదానికి పూర్తిగా తెరపడినట్లైంది. ఈ చిత్రం టీజర్ విడుదలైనప్పటి నుంచి కియారా పాత్ర చుట్టూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, సినిమా కథపై కూడా ఆసక్తిని పెంచింది. అయితే అధికారిక సమాచారం లేకుండానే పుట్టుకొచ్చిన ఊహాగానాలు ఒక్కసారిగా వైరల్ కావడం ఈ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. యష్ -- కియారా కాంబినేషన్ కూడా సినిమాపై మరింత హైప్‌ను తీసుకొచ్చింది. మొదట ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ప్రస్తుతం కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. అభిమానులు ఈ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో ధృవీకరించని వార్తలు ఎంత వేగంగా వ్యాప్తి చెందుతాయో 'టాక్సిక్' వివాదం మరోసారి నిరూపించింది. అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వార్తలను నమ్మడంలో జాగ్రత్త అవసరమని ఈ సంఘటన సూచిస్తోంది .

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967